క్లుప్తంగా

కమిటీ ఏర్పాటు చేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: మైనార్టీల సంక్షేమం కోసం ప్రధానమంత్రి 15 సూత్రాల కమిటీని ఏర్పాటు చేయాలని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ జహంగీబాబా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తమ సొసైటీ తరఫున శనివారం ప్రధాన మంత్రి కార్యాలయానికి పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా వినతి పత్రం పంపించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని, 15 పాయింట్ల కార్యక్రమాన్ని కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

శిబిరం ప్రారంభం

స్టేషన్ మహబూబ్‌నగర్: లయన్స్ క్లబ్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలోని ద్వారకామాయి సాయిబాబా ఆలయం వద్ద గల భవన్‌లో ఆక్యుప్రెషర్ మ్యాగ్నెటిక్ శిబిరాన్ని డాక్టర్ శశికాంత్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్ గోవర్ధన్, లయన్ రాములు, ప్రసాద్, సుదర్శన్ యాదవ్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

రేబిస్‌పై అవగాహన

మిడ్జిల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రేబిస్ వ్యాధిపై పశువైద్యాధికారి శివరాజ్ అవగాహన కల్పించారు. వ్యాధి రాకుండ సకాలంలో టీకాలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సరస్వతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి

సాక్షినెట్‌వర్క్: కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండలస్థాయిలో నిర్వహించే ప్రజావాణి ఇకపై ఎంపీడీఓల కార్యాలయాల్లో నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు ప్రకటనల్లో వివరాలు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటారని సూచించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆలయానికి విరాళం

రాజాపూర్: నందిగామ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన పోలదాసు శ్రీనివాస్ రూ. 50వేలు విరాళం అందజేశారు. గ్రామస్తులు ఆయనను ఈసందర్భంగా సన్మానించారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు, రాఘవేందర్, జీవన్‌కుమార్, ఎల్లయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

పాలమూరు: దేశ రక్షణే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 22వ వార్డు భగీరథ కాలనీలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పాండురంగారెడ్డి, అంజయ్య, మహేష్, సంపత్ కుమార్, రవీందర్, యాదగిరి పాల్గొన్నారు.

పేదలకు అన్యాయం చేయొద్దు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో హైదరాబాద్‌లోగా హైడ్రా తరహా చర్యలు చేపడతారని పేదలు ఆందోళన చెందుతున్నారని సీపీఎం జిల్లా కోశాధికారి చంద్రకాంత్ అన్నారు. వారికి అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. శనివారం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. పెద్ద చెరువు చుట్టూ నక్లెస్ రోడ్డు వేశారని ఇక ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటూ ఏమి లేదన్నారు. చుట్టూ నిరుపేదలు జీవనం సాగిస్తున్నారని న్యాయం చేయాలని కోరారు. రాజ్‌కుమార్, గాలెన్న తదితరులు పాల్గొన్నారు.

జాషువా జయంతి



హన్వాడ: మహాకవి గుర్రం జాషువా జయంతిని బుద్ధారామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బాలకిష్టయ్య, వెంకటయ్య, నాగన్న, లక్ష్మయ్య, జంబులయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

గండీడ్: వెన్నాచేడ్ మోడల్‌స్కూల్ నుంచి బదిలీపై వెళ్లిన, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జ్ ఎంఈఓ జనార్దన్, మాజీ ఎంఈఓ వెంకటయ్య, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, ప్రిన్సిపల్ కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు..

చిన్నచింతకుంట: మండలం ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన మురళీ కృష్ణను శనివారం వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమానులు, కరస్పాండెంట్‌లు శనివారం ఘనంగా సన్మానించారు. సుదర్శన్‌గౌడ్, కాంతయ్య, నవీన్‌కుమార్‌రెడ్డి, మల్లేష్, గీతాంజలి తదితరులు ఉన్నారు.





కనుల పండువగా.. బతుకమ్మ సంబురం



జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌ఎస్‌యూఐ సంఘం ఆధ్వర్యంలో కనుల పండువగా బతుకమ్మ సంబురం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. తెలంగాణలో మొదటి సారి డిగ్రీ కళాశాలలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ప్రిన్సిపాల్ రాజేందర్‌ప్రసాద్, పెద్ద విజయ్, సిరాజ్‌ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు. - మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్

ఉత్సాహంగా అర్బన్ ఎస్‌జీఎఫ్ క్రీడలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు, తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో శనివారం మహబూబ్‌నగర్ అర్బన్‌స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహించారు. అండర్–14, అండర్–17 విభాగాల బాల, బాలికలకు ఖోఖో, కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, డీవైఎస్‌ఓ ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శి జీఏ.విలియం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 25 పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, రిటైర్డ్ పీడీ యూ.శ్రీనివాసులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చాంపియన్‌గా గొల్లపల్లి

జడ్చర్ల: బాదేపల్లి క్రీడా ప్రాంగణంలో శనివారం జరిగిన అండర్–17, 14 బాల బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా గొల్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్ నిలిచింది. తరువాతి స్థానం కోడ్గల్ జెడ్పీహెచ్‌ఎస్ సాధించింది. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కౌన్సిలర్ రఘురాంగౌడ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శారద, పీఈటీ రాంకల్యాణ్, హెచ్‌ఎం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నడకతో గుండెకు మేలు



ర్యాలీలో పాల్గొన్న వైద్యులు

పాలమూరు: రక్తపోటు(బీపీ)నియంత్రించాలంటే మంచి ఆహారపు అలవాట్లు ఏర్పరచుకోవాలని గుండె వైద్యనిపుణులు మానికరెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా శ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో రక్తపోటు నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు. యోగా, నడక, ధ్యానం గుండెకు మేలు చేస్తాయన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. శ్రీలతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిరుధ్, శివ పాల్గొన్నారు.

నవతరానికి మార్గదర్శి భగత్‌సింగ్



మహమ్మదాబాద్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

సాక్షినెట్‌వర్క్: నవతరానికి మార్గదర్శి భగత్‌సింగ్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. శనివారం దివిటిపల్లి డబుల్ బెడ్‌రూంల కాలనీలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. బాలచందర్, గోపాల్, రాఘవేందర్‌గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

➪ జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు గోపాల్, కురుమూర్తి, చంద్రకాంత్, వేణుగోపాల్, గాలన్న పాల్గొన్నారు.

➪ జిల్లా ప్రైవేటు స్కూల్స్ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, రాంచందర్‌జీ, లక్ష్మీకాంతరావు, మల్లికార్జున్, సునీల్ పాల్గొన్నారు.

➪ మహమ్మదాబాద్‌లో యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి, యాదగిరి, మాజీ ఎంపీపీ శాంతీబాయి, విష్ణు, వేణుగౌడ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు, పేపర్ ప్లేట్లు వాడొద్దు



రైల్వే స్టేషన్ ప్రాంగణంలో చెత్తను సేకరించి శుభ్రం చేస్తున్న విద్యార్థులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఎవరూ ప్లాస్టిక్ కవర్లు, పేపర్ ప్లేట్లు, గ్లాసులు, కప్పులు వాడొద్దని మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి సూచించారు. 'స్వచ్ఛత హీ సేవ'లో భాగంగా శనివారం స్థానిక మెప్మా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇక్కడి స్టీల్ బ్యాంకును మహిళా సంఘాల సభ్యులు వినియోగించుకోవాలని సూచించారు. పెళ్లిళ్లు, వివిధ శుభకార్యాలకు ప్లాస్టిక్ వస్తువులకు బదులు స్టీల్‌వి ఇక్కడి బ్యాంకు నుంచి రోజువారీగా తక్కువ కిరాయికి తీసుకోవచ్చన్నారు. 'స్వచ్ఛత హీ సేవ'లో మహిళల పాత్ర కీలకమని, అందరూ ఈనెల 2వ తేదీవరకు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎంవీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో చెత్తను సేకరించడమే గాక పరిసరాలను శుభ్రం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ చరణ్, ఎస్‌బీఎం కన్సల్టెంట్ సుమీత్‌రాజ్, మెప్మా సీఓలు యాదయ్య, ఆంజనేయులు, నిర్మల, వరలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగ నజరానాలకు ప్రత్యేక కార్డులు



కార్డులు అందిస్తున్న నిర్వాహకులు

నవాబుపేట: మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి ఇటీవల పండుగల సమయంలో చీరలు, వంట సరుకులు స్థానికులకు అందిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజలకు వ్యక్తిగత అవసరాల కార్డు పేరిట.. ఒక ప్రత్యేక కార్డును తన పేరున ముద్రించి శనివారం అందించారు. ఈ కార్డు కలిగిన వారు తమకు కావాల్సిన సరుకులు, పండుగ నజరానాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కాగా ఇప్పటికే నవాబుపేటలో 2 వేలపై చిలుకు కార్డులు అందించామని వివరించారు. సరికొత్త కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని తెలిపారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్యపరీక్షలు

భూత్పూర్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారులు అబ్దుల్ రబ్, మాధవి, అస్గర్ సుల్తానాలు తదితరులు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కమిషనర్ సురేందర్‌రెడ్డి, సీహెచ్‌ఓ ఆయూబ్ ఖాన్, హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన

మిడ్జిల్: మండల పరిధిలోని సేయింట్ మేరిస్ పాఠశాలలో విద్యార్థి శరత్ ఉమ్మడి జిల్లా పరిధిలో జోనల్ లెవల్ క్రికెట్‌లో ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ జోసెఫ్ తెలిపారు. శనివారం విద్యార్థిని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

పోషకాహారం అధికంగా తీసుకోవాలి



భూత్పూర్: మహిళలు పోషక విలువలతో కూడిన ఆహారం అధికంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన పోషణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల వైద్యాధికారి అబ్దుల్ రబ్, సీహెచ్‌ఓ ఆయూబ్ ఖాన్, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, అశోక్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వసీం సుల్తానా, మహేశ్వరి, సుశీల పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఇటీవల బదిలీ ఉత్తర్వులు పొందినా ఇప్పటికీ పాత స్కూళ్లలోనే ఉన్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని నాయకులు అన్నారు. యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో కలెక్టర్ విజయేందిరకు శనివారం వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్, నారాయణమ్మ, శ్రీశైలం, ఉమాదేవి, కనకమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

రాజాపూర్(బాలానగర్): వ్యాపారస్తులు తమ దుకాణాల వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్ పేర్కొన్నారు. శనివారం బాలానగర్‌లో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వాటిని పోలీస్ స్టేషన్‌కు లింక్ చేస్తామని సూచించారు. కాగా గతంలో ఏర్పాటు చేసిన కొన్ని పనిచేయకపోవడంతో వాటి స్థానంలో కొత్తవి తామందరి పక్షాన ఏర్పాటు చేయిస్తానని మండల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు కట్టా శివకుమార్ తెలిపారు. బాలానగర్ ఎస్‌ఐ తిరుపాజీ, రవితేజ్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

నీటివసతికి నిధులమంజూరు

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటి వసతులు కల్పించేందుకు కలెక్టర్ విజయేందిర శనివారం రూ. 34 లక్షల నిధులను మంజూరు చేశారని ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో మంచినీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందించి కలెక్టర్‌తో నిధులను మంజూరు చేయించారని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు.

ఒకే కాన్పులో ముగ్గురు..

భూత్పూర్: ఒకే కాన్పులో ముగ్గురు చిన్నారులకు ఓ మాతృమూర్తి జన్మనిచ్చిన అరుదైన ఘటన భూత్పూర్‌లో శనివారం వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన తిరుపతయ్య భార్య మంజుల ప్రసవం కోసం రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యులు ఖర్చు అధికం అవుతుందని సూచించడంతో హైదరాబాద్‌లో జేజీఖానా (ప్రభుత్వ మెటర్నిటీ ఆస్పత్రికి) వెళ్లారు. అక్కడ శుక్రవారం రాత్రి మంజుల ఇద్దరు మగపిల్లలు, ఓ ఆడి పిల్లకు జన్మనిచ్చింది. కాగా ముగ్గురు పిల్లలకు బరువు సమస్య ఏర్పడటంతో ఐసీయూలో ఉంచినట్లు తండ్రి తిరుపతయ్య తెలిపారు. కాగా ఇలా ఒకే కాన్పులో ముగ్గురి జననం అరుదుగా జరుగుతుందని మండల వైద్యాధికారి డా. అబ్దుల్ రబ్ తెలిపారు.

కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛభారత్



కోర్టు ప్రాంగణంలో చెత్త తొలగిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

జడ్చర్ల టౌన్: పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తులు లక్ష్మి, ముద్దశీర్ అలీలతోపాటు న్యాయవాదులు చెత్తను తొలగించారు. పిచ్చిమొక్కలను తీసివేయటంతో పాటు ప్రాంగణాన్ని శుభ్రపర్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయమూర్తి లక్ష్మి మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసులు, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

'కుట్రతో సర్వే నంబర్లను చేర్చారు'



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

దేవరకద్ర: కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న మల్లెల పాపయ్యకుంట పరిధిలో లేని సర్వే నంబర్లను కూడా చేర్చి హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. దీని వెనుక కొందరు నాయకులు కుట్ర చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కుంట పరిధిలో కేవలం 544 సర్వేనంబర్ భూములు ఉన్నాయని అన్నారు. కానీ వాటితో పాటు ఇతర సర్వేనంబర్లను చూపిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం చేసుకున్నవారు, ప్లాట్లను కొనుగోలు చేసిన వారు ప్రభుత్వం ద్వారా రిజిస్ట్రేషన్లు, పంచాయతీ అనుమతులు తీసుకున్నారని తెలిపారు. పట్టాభూముల్లో ప్లాట్లు, ఇళ్లను కాపాడాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



మానవహారం నిర్వహించిన విద్యార్థులు

అడ్డాకుల: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని టోల్‌ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ దీపా మాడియా అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం అడ్డాకుల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో శాఖాపూర్ టోల్‌ప్లాజా నిర్వాహకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సంత బజారు స్థలంలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఏఐ ఇంజినీర్ శృతి, హెచ్‌ఎం జ్యోతి, వివిధ విభాగాల మేనేజర్లు సంతోష్ కుమార్, బాలమురుగన్, సతీష్‌కుమార్, రూట్ ఆఫీసర్ తేజ స్వరూప్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే గ్రామ స్వరాజ్యం



శేక్‌పల్లిలో ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ: ఇందిరమ్మ రాజ్యంలోనే గ్రామస్వరాజ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామన్నపల్లిలో పంచాయతీ భవనం, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. శేక్‌పల్లిలో హెల్త్ సబ్‌సెంటర్, మాదారంలో గ్రంథాలయ భవన శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రొసీడింగ్స్ అందజేశారు. వేపూర్ కార్యకర్త శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. తహసీల్దార్ కిష్టానాయక్, ఎంపీడీఓ యశోద, ఏఎంసీ వైస్‌చైర్మన్ పెద్దవిజయ్‌కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎంఈఓ గోపాల్‌నాయక్, మహమ్మదాబాద్ ఎంఈఓ రాజునాయక్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మీర్ మహబూబ్ అలీఖాన్ గ్లోబల్ సిటిజన్ అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో మీర్ మహబూబ్ అలీఖాన్ స్మారక స్తూపం, కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. 'స్వచ్ఛతా హీ సేవ'లో పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు, పీపీ కిట్లు, సోప్స్, నూనెలు అందజేశారు. ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లాకొత్వాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మీర్ మహబూబ్ అలీ సొసైటీ చైర్మన్ రహీం, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇసుక మాఫియా 'కొత్తదారులు'



దుందుభీ వాగులో వేస్తున్న రోడ్డు

రాజాపూర్: రాయపల్లి శివారులోని దుందుభీ వాగులో చెన్నవెల్లికి చెందిన ఇసుక మాఫియా చెలరేగుతోంది. శనివారం వాగులో ఏకంగా ఓ భారీ ఇటాచీని తీసుకువచ్చి తమ కార్యకలాపాలకు అడ్డంకులు కలగకుండా ఏకంగా రహదారిని ఏర్పాటు చేసుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేసేవారికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

రేపు సోషల్ ఆడిట్

గండీడ్: ఉమ్మడి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో 2023 - 24 సంవత్సరానికి గానూ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులకు సోమవారం సోషల్ ఆడిట్ సమావేశం ఉంటుందని ఏపీఓ హరిచంద్రుడు తెలిపారు. ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, సమస్యలు ఉన్న కూలీలు హాజరుకావాలని తెలిపారు.

న్యూరిషి పాఠశాలలో అచీవర్స్‌డే



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని న్యూరిషి పాఠశాలలో శనివారం ఘనంగా అచీవర్స్ డేను నిర్వహించారు. విద్యార్థులు పఠనా సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ వందన, పాఠశాల యాజమాన్యం చంద్రకళావెంకట్, శిరీష, ప్రవీణ్, ఉపాధ్యాయులు శోభ, లహరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య పరిష్కారం కాదు

చిన్నచింతకుంట: అమ్మపురంనకు చెందిన అశ్విని శనివారం తన భర్త రాములుతో గొడవ పడి తన ముగ్గురు కుమార్తెలను తీసుకొని చిన్నచింతకుంట ఊకచెట్టు వాగు బ్రిడ్జిపై నుంచి దూకి.. ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించింది. గమనించిన పెట్రోలింగ్ పోలీసులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్ ఆమెను అడ్డుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శేఖర్ మాట్లాడారు. సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు.

ఘనంగా హిందీ దివస్

మద్దూరు: మండలంలోని పల్లెర్ల ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే మీరాబాయి, తులసీదాస్, శ్రీకృష్ణ, మహాత్మగాంధీ వేషధాణలచే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు.. పాఠశాల హెచ్‌ఎం బాలయ్య మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక ప్రజలు మాట్లాడే భాషా హిందీ అని హిందీని నేర్చుకోవడంతో దేశంలో ఎక్కడైన స్థిరపడడానికి అవకాశం ఉంటుందని గుర్తుచేశారు. అనంతరం హిందీ ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హన్మంతు, వీరేంద్రగౌడ్, శ్రీకాంత్, అనిల్, నరేష్, దేవేందర్‌గౌడ్, బస్వరాజు పాల్గొన్నారు.